సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...

# అదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 23 జనవరి 2025 , పేజీలు 04

### మొక్కజొన్న పంట చేనులో
## అటవీ పందులు బీభత్సం

**సారంగాపూర్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ చర్చి తండా గ్రామానికి చెందిన జాదవ్ రూప్సింగ్ గల రైతు చేనులో అటవీ పందులు పడి భిబాష్టం సృష్టించాయి. పంటలు పండితేని తమ బతుకులు బాగుపడతాయని ఆశతో ఎన్నో కష్టాలను ఎదురుకొని పంటలు పండించుకొని రైతులకు



పంట చేతికి వచ్చే సమయంలో ఆగమవుతున్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీలోని పందులకు ఆహార కొరత ఏర్పడడంతో అవి దగ్గరలోని పంటలపై దాడి చేస్తున్నాయని రైతు రూప్సింగ్ అన్నారు. రైతు 5 ఎకరాల లో మొక్కజొన్న సాగు చేశారు.పంట సెనులో రాత్రి అటవి పందులు పడి పంటను తీవ్రంగా నష్టం చేశాయని తమకు నష్టపరిహారం అందించాలని సంబంధిత అధికారులకు,నాయకులను వేడుకున్నారు.

### ప్రజా పాలనలో
## 17 వార్డు సభలు
## 126 గ్రామసభలు

**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ - అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు - అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు వార్డు, గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి - గ్రామ, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోలేనివారు ప్రజాపాలన మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చు - జిల్లా పాలనాధికారి రాజర్షి షా**




**బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలం డోప్టాల్, భవానీ గూడ, పట్టణంలోని వార్డు నెంబర్ 40 సరస్వతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ,వార్డు సభలలో జిల్లా పాలనాధికారి రాజర్షిషా పాల్గొని, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా వార్డులలో మొదటి రోజు13, 2వ రోజు 17 మొత్తం49వార్డులకుగాను30 వార్డులలో ప్రజాపాలన సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ తెలిపారు. (మిగితా2లో)

### అగ్ని ప్రమాదాల నుండి
## ఆస్తులను రక్షించుకుందాం
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అగ్ని ప్రమాదాల నుండి ఆస్తులను రక్షించుకుందామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో నూతనంగా ప్రభుత్వం కేటాయించిన




అగ్నిమాపక వాహనాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఆసిఫాబాద్ ఆక్టిమాపక కేంద్రానికి నూతన వాహనాన్ని కేటాయించిందని, ఈ వాహనంతో ఆసిఫాబాద్ అగ్నిమాపక కేంద్రంలో 2 వాహనాలు అందుబాటులో ఉంటాయని, కాగజ్ నగర్ కేంద్రంలో 1 వాహనం ఉందని తెలిపారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు, ప్రజల ఆస్తుల రక్షణకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఆసిఫాబాద్ & కాగజ్ నగర్ అగ్ని మాపక అధికారులు కార్తీక్ యాదవ్, భీమన్న, సిబ్బంది పాల్గొన్నారు.



### ఇసుక రీచ్ల ఏర్పాట్లుకు
## అనుమతుల కొరకు ప్రతిపాదనలు సిద్ధం
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్లకు అదనంగా 5 రీచ్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కొరకు ప్రతిపాదనలు సమర్పించడానికి



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి భూగర్భ గనుల శాఖ, భూగర్భ జల, పంచాయతీ, నీటిపారుదల,గ్రామీణ నీటి సరఫరా,కాలుష్య నియంత్రణ శాఖ-నిజామాబాద్ పర్యావరణ ఇంజనీరింగ్ విభాగం,టి.జి.ఎం.డి.సి., రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా 5 ఇసుక రీచ్ల ఏర్పాటుకు పర్యావరణ అనుమతుల కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, వేంపల్లి బ్లాక్-1,2, నస్పూర్ మండలం తాళ్ళపల్లి, జైపూర్ మండలం ఇందారం ప్రాంతాలలో రీచ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, పర్యావరణ అనుమతుల కొరకు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్**




జిల్లాలో భేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణ నుండి కుమ్రంభీమ్ చౌరస్తా వరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో భేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపట్టిన ర్యాలీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హలో బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మార్చ్ 8వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలను బతికించుకుందామని, వారిని చదివించుకుని వారి హక్కులను కాపాడుకుందాం అని, బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దామని అన్నారు. జిల్లాలో భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు శారద, మమత, రాణి, విద్యార్థినిలు, సిటీ కేంద్రం సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు
## పాల్పడితే చర్యలు తప్పవు
### - తిర్యాణి ఎస్సై శ్రీకాంత్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మాణిక్యపూర్ శివారులో గుడుంబా తయారీకి ఉపయోగించే పానీయాన్ని నిలువ చేసిన డ్రమ్ములను ధ్వంసం చేశారు. అనంతరం ఎంక్వైరీ మొదలుపెట్టగా గంభీరావుపేట గ్రామానికి చెందిన దర్వాజల చంద్రయ్య అని తెలవడంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ చుట్టుపక్కల వారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో 17 వార్డు సభలు 126 గ్రామసభలు

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



**మొదటి పేజీ తరువాయి...**

గ్రామ సభలో మొదటిరోజు 113, రెండవ రోజు 126 మొత్తం 473 గ్రామ సభలకు గాను ఇప్పటి వరకు 239 గ్రామసభలు నిర్వహించి సంక్షేమ పథకాలకు అర్హులైన వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా నిన్నటి నుండి జిల్లా గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందనీ, అర్హులైన లబ్దిదారులు ఈ సభలను ఉపయోగించుకుని పథకాల లబ్ధి పొందాలని అన్నారు.ఈ పథకాల పై ఎలాంటి అపోహాలు లోనుకాకుడదని, పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక్కో విడత 6 వేల రూపాయలు చొప్పున రెండు విడుదలకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 2018 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే, మీ సేవా దరఖాస్తులు, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి, సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు.ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందించేందుకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం అర్హులైన సభ్యులకు సర్వే ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను మంజూరు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను వార్డు,గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చుని,ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారితో పాటు,లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు కూడా తమ అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. వార్డు సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఎప్పుడైనా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందనీ అన్నారు.ఈ సందర్భంగా గ్రామ, వార్డు ప్రత్యేక అధికారులు టాపిక్ పాయింట్స్ చదివి వినిపించారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్, గ్రామ పటేల్, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ,సిబ్బంది, , కౌన్సిలర్ భరత్, ఇందిరమ్మ కమిటి సభ్యులు చరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

---

**అర్హులైన ప్రతి ఒక్కరికీ**

## సంక్షేమ పథకాల లబ్ధి

**- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**





**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కు ఎమ్మెల్యే వివేక్ భూమి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రజల సొంతింటి కళను సాకారం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టి అరులైన లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఆయన అన్నారు. 6 పథకాల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందనీ ప్రతిపక్షాలు పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను కాళేశ్వరం నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడనీ, అట్టి నిధులతో రాష్ట్ర ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేదనీ, కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందనీ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు కనబడుతున్నాయనీ, రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు యోగ్యంగా లేని భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమా థియేటర్లు ఇటుక బట్టీలకు రైతు బంధు అమలుచేసి ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పూర్తిస్థాయిలో సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ కూడ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి కడారి జీవన్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాం చందర్, గుడ్ల రమేష్, గడ్డం రజిని, మంద తిరుమల్ రెడ్డి, దుర్గం నరేష్, ఎండి జమీల్, సంఘి సంతోష్, సుకూర్, మహంత్ అర్జున్, రాయబారపు కిరణ్, ఆకారం రమేష్, కనకం రాజు, మంకు రమేష్, ఎర్రరాజు, పాషా, రాచర్ల గణేష్, చోటే మియా, రెడ్డి ఐలయ్య మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

---

**ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే**

## ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం యొక్క లక్ష్యం

**ఇచ్చోడ,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రాలలో జరిగిన గ్రామ సభలలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ గ్రామ సభలలో లబ్ధిదారుల ఉద్దేశించి మాట్లాడుతు ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోకండి బిఆర్ ఎస్.పది సంవత్సరాలలో జరుగని అభివృద్ధి ఈరోజు తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ సంక్షేమ ప్రజా పాలనలో వచ్చిన పది నెలల్లో అనేకమైన ప్రజారంజక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతీ అర్హులైన కుటుంబాలకు ప్రతీ ఇంటికి ఇచ్చే బాధ్యత మేము తీసుకుంటున్నాం అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ ఆడే గజేందర్ కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకుండా పంధొమ్మిది లక్షల రేషన్ కార్డులను తొలగించిన మూర్ఖులు నాటి పాలకులు అని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరవాత అందరికి రేషన్ కార్డులు ఇవ్వడానికి ముందుకు వచ్చాం అని ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం బి ఆర్ ఎస్,బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మకండి అని ఆడే.గజేందర్ అన్నారు.




---

## జాబితాలో పేర్లు రాకుంటే ఆందోళన వద్దు

**-అడిషనల్ కలెక్టర్ డేవిడ్**

**వాంకిడి జనవరి 22సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రేషన్ కార్డు. రైతు భరోస పథకాల అమలులో భాగంగా నిర్వహించిన సర్వే ఆధారంగా అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామ సభలో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన చెందాల్సి అవసరం లేదని అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం



అవకాశం కల్పించిందని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. బుధవారం వాంకిడి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని పథకాల అమలుపై ప్రజలకు పలు సూచనలు చేశారు. అర్హులైన వారు నష్ట పోకుండా ప్రభుత్వం పథకాల అమలు కోసం నిరంతర ప్రక్రియాగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందకుండా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బుధవారం మండలంలోని వాంకిడి, గోయెగాం, సోనాపూర్, నవేగూడ, జంబులేరి జీపీలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. జాబితాల్లో పేర్లు రాని వందల మంది జనాలు మళ్లీ దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వాంకిడి ప్రత్యేకాధికారి మహమ్మద్ రబ్బాని, ఎమ్మార్వో రియాజ్ అలీ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్. ఎంపివో అజీజుద్దిన్, ఏపివో శ్రావణ్ కుమార్. కార్యదర్శులు. ఉపాధి హామీ సిబ్బంది. వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకేనా...?మాకు లేదా ఆత్మీయ భరోసా

**భైంసా టౌన్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్ ఒక్కో కుటుంబానికి ఏటా రూ 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఉపాధి హామీ కూలీలకు మాత్రమే



ఇస్తారని ప్రచారం జరుగుతుంది.ఇది మోసపూరిత వాగ్దానం ఎందుకంటే పట్టణాల్లో నివసించే అడ్డ మీద కూలీలు ప్రతి రోజు పల్లెల్లో కి వెళ్లి వందలాది మంది వ్యవసాయ కూలి పనులు చేస్తున్నారు.అలాంటి వారికి ఈ స్కీమ్ ఎందుకు వర్తించదు అని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేశారు.వెంటనే పట్టణాల్లో నివసించే కుటుంబాలకు కూడా 12 వేల రూ ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేయాలని కోరుతున్నాం.లేని యెడల వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా వున్నాం అని జనసేన నాయకులు సుంకేట మహేష్ బాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మాటేగాం గ్రామంలో ఘనంగా గ్రామసభ

**భైంసా రూరల్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో గ్రామ సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా మండల తహసిల్దార్ ప్రవీణ్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన గ్రామస్తులందరూ రైతు భరోసా, రేషన్ కార్డు,ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి కమల గ్రామస్థుల నుండి దరఖాస్తు పత్రాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధికారులు,మాజీ సర్పంచ్ లు లక్ష్మణరావు పటేల్,మధుసూదన్ రెడ్డి,శ్యామ్ రావు పటేల్,విజయ్ కుమార్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# పథకాల జాబితాలో అర్హుల పేర్లు లేని పక్షంలో దరఖాస్తు సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలలో చదివే అర్హుల జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల జాబితాలో గల అర్హులైన వారి పేర్లను గ్రామసభలలో చదివి వినిపించడం జరుగుతుందని, జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హత గలవారు అదే గ్రామ సభలో / పంచాయితీ కార్యదర్శులు/ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు/ ప్రజా పాలన సేవ కేంద్రాలలో / కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద రిజిస్టర్ లో నమోదు చేసినట్లయితే వాటిపై తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతామని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ సాగుకు యోగ్యం గల భూముల సంబంధిత రైతులందరికీ రైతు భరోసా వర్తింప చేయడం జరుగుతుందని, సాగుకు యోగ్యం లేని రాళ్లు, గుట్టలు, కాలనీలు, వెంచర్లు, ప్లాట్లు, భూ సేకరణ కింద తీసుకున్న భూములను జాబితా నుండి తొలగిస్తామని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు అర్హులైన వారు జాబితాలో పేర్లు రానట్లయితే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పనిచేసిన వారందరికీ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు జాబితాలో పేర్లు రాని అర్హులైన వారు దరఖాస్తు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో

## ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ



**బోథ్, జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ ఎల్ రమేష్ మాట్లాడుతు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితా ఆయా శాఖల అధికారులు గ్రామ సభలో చాదివి వినిపించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. పేర్లు రాని వారు బయపడవలసిన అవసరం లేదని,అర్హులైన అభ్యర్థులు మళ్ళీ దరఖాస్తు ఫారలు నింపి తమకు ఇవ్వాలని కోరారు.పథకాల గురించి ఏమైనా అనుమానాలు ఉన్నయ అని గ్రామస్థులను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వాజీద్ అలీ పంచాయతీ కార్యదర్శి అంజయ్య,ఎమ్మార్వో సుభాష్ చంద్ర, ఏపీవో జగ్దేరావ్, ఎంపీవో ఆతుల్ కుమార్,మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అడెల్లిలో గ్రామ సభ

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల్ అడెల్లి గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభలో డిప్యూటీ తహసిల్దార్ రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ



తీసుకుంటున్నామని తెలిపారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ప్రారంభించనున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలపై గ్రామసభలో ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయడం జరుగుతుందని వివరించారు.గ్రామ సభల్లోనే గ్రామంలో అర్హులందరిని గుర్తించి, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని రవీందర్ పేర్కొన్నారు. ఎంపిక విధానాలు సైతం పారదర్శకంగా కొనసాగుతాయని,ప్రజలు తమ సలహాలు,సూచనలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రజితతో పాటు ఇతర అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిర్రకుంట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో ఉపాధి నిధులతో మంజూరు కాబడిన 3 లక్షలతో నిర్మాణం చేపడుతున్న సీసి రోడ్డుకు కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాం చందర్ పనులను ప్రారంభించారు. చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం చిర్రకుంట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ఫండ్ ద్వారా 3 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గందె రాంచందర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంరయ్య, దుర్గం సుధాకర్, ఓదెల సంపత్ రావు, కామెర బాలయ్య, పెద్దాల రాజయ్య, మాజీ ఎంపీటీసీ రామటెంకి విజయ, తిరుపతి, మెండే మహేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శశికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాదివ్యాంగుల కొరకు ఉపాధి, పునరావాస పథకం

### - జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగులు ఆర్థిక స్వావలంబనతో సాధారణ జీవనం గడిపేందుకు వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని జీవనోపాధి పొందేందుకు ఉపాధి, పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ లింకేజీ లేకుండా నేరుగా 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 23 యూనిట్ల ద్వారా 11 లక్షల 50 వేల రూపాయల రాయితీ మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు కనీసం 40 శాతం దివ్యాంగత్వం, 21-55 సం.ల వయస్సు కలిగి ఉండాలని, వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, గత 5 సం.ల కాలంలో ఈ పథకం క్రింద లబ్ది పొంది ఉండకూడదని తెలిపారు. కుటుంబాన్ని యూనిట్గా తీసుకుంటారని, సాంకేతికత పరిపక్వత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఇటీవల తీసుకున్న ఆదాయ, నివాస, వయస్సు ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, పాస్పోర్ట్ సైజ్ ఉండాలని తెలిపారు. అర్హత గల దివ్యాంగులు ఈ నెల 23 నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆన్లైన్లో www.tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### జానపద కళాకారులచే

## జాతీయ ఆరోగ్య కార్యక్రమం

**ఇచ్చోడ, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భాదిగూడ,ధాబ కె.చించోలి,గేర్జం,గ్రామాలలో జానపద కళాకారులచే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మాస్ మీడియా అదికారి రవిశంకర్, జిల్లా ఆరోగ్య బోదకులు




వెంకట్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి సామాజిక ఆరోగ్య అదికారి ,ఉత్తం పర్యవేక్షకులు మరియు సుబాష్ హెల్త్ అసిస్టెంట్ సంబందిత గ్రామాల ఆశాలు అంగన్వాడీలు పాల్గొన్నారు.

### సింగరేణి క్వార్టర్స్ కాలనీలలో

## రోడ్డు పనులను ప్రారంభం

**మందమర్రి, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్.**

ఏఐటీయూసీ యూనియన్ ప్రతిపాదన మేరకు ఏరియా జీఎం దేవేందర్ సారధ్యంలో పట్టణంలోని మార్కెట్ ఏరియా 1వ జోన్




ఏరియాలో 1.10 కోట్ల రూపాయలతో సింగరేణి క్వార్టర్స్ కాలనీలలో రోడ్డు పనులను డి వై జిఎం సివిల్ రాములు తో కలిసి గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్మిక కాలనీలలో సింగరేణి యాజమాన్యం మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డివైజిఎం సివిల్ రాములు, సివిల్ అధికారి జయప్రకాష్, శ్రీహరి, యూనియన్ నాయకులు భీమనాథుని సుదర్శన్, పెద్దపల్లి బానయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**భైంసా రూరల్,జనవరి 22,సూర్య మేజర్ న్యూస్**

నేటి దినపత్రిక సూర్య 2025వ సంవత్సరపు నూతన క్యాలెండర్ ను భైంసా రూరల్ సూర్య దినపత్రిక రిపోర్టర్ సట్ల నరేష్ ఆధ్వర్యంలో వానల్ పాడ్,వాటోలి గ్రామపంచాయతీ కార్యదర్శులు చాట్ల గాయత్రి,చాట్ల సరస్వతి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో నెలకొని ఉన్న ప్రతి సమస్యను వెలుగెత్తి చూపుతూ ఆ సమస్యల పరిష్కారానికి అశేష కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి,పాత్రికేయ విలేకరులకు అభినందనలు తెలియజేశారు.





# జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం




**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2025 జనవరి ఒకటి నుంచి 31 వరకు జిల్లా రవాణా శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత కార్యక్రమం సంబంధించి రామాలయం చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ ఖాసిం సాహెబ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కాసీం సాహెబ్ మాట్లాడుతూ వాహనదారులందరూ కచ్చితంగా రహదారి భద్రత కు సంబంధించి రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాలని ఓవర్ లోడుతో వాహనాలు అనుమతించకూడదని, అందరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, కారు నడిపే వాళ్ళు సీటు బెల్టు ధరించాలని తెలిపారు, టు వీలర్ నడిపే వాళ్ళు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు, రోడ్లపై ప్రయాణాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు అందరు కచ్చితంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు, కౌన్సిలర్ సుధాకర్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసవత్సాలలో భాగంగా రామకృష్ణ పూర్ లో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్ గారిని అడగగానే మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని పంపించి రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా రహదారి భద్రతకు సంబంధించి కరపత్రాలు వాహదారులకు పంపిణీ చేశారు, హెల్మెట్ ధరించాలని స్టిక్కర్స్ను వాహనాలకు అంటించారు, రోడ్డు భద్రత సంబంధించి నియమ నిబంధనలను పాటిస్తామని వాహనదారులు అందరితోని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాసిం సాహెబ్ ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్, స్థానికంగా ఉండే ఆటోడ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రగతి స్టేడియంను సందర్శించిన జిఎం

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ, గణతంత్ర దినోత్సవం లో భాగంగా బుధవారం శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంను సందర్శించినారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, జనవరి 26న ప్రగతి స్టేడియం శ్రీరాంపూర్ కాలనీలో నిర్వహించబోవు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలకు సంబంధించిన ముందస్తు పనులన్నీ, వీలైనంత తొందరగా చేయాలని దీనికి కావలసిన ఏర్పాట్లు ఆయా విభాగాల అధిపతులు చేసుకోవాలని సూచించారు.అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వారందరికీ కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని, అలాగే శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి సన్మానం, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, పుర ప్రజలు అందరూ పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు ,డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్‌కు ఘన సన్మానం

**బజార్ హత్నూర్ ,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి (కె) గ్రామపంచాయతీ లో ప్రజాపాలన గ్రామసభ కి హాజరైన బజార్ హత్నూర్ తహసీల్దార్ జి.శంకర్‌ను గ్రామ పెద్దలు ప్రజలు శాలువతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పటేల్ వినాయక్ రావు, మహాజన్ సంతోష్, దేవరి దుర్గా నగోరావు, మాజీ సర్పంచ్ మారుతి, జైతు, ఆర్ ఐ నూర్ సింగ్,ఆర్ డబ్ల్యూఎ ఈ వెంకటేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ సాయి,శృతి కార్యదర్శి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువతిని మోసం చేసిన కేసులో ఒకరి రిమాండ్

### - నలుగురి పై కేసు నమోదు

**బోథ్, జనవరి22, సూర్య మేజర్ న్యూస్**

యువతిని పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి కొన్నేళ్లుగా పెళ్లి చేసుకోకుండా మోసం చేసిన నిందితుడిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన మల్లెపూల వంశీ కుమార్ అనే వ్యక్తిని బుధవారం 14 రోజుల రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా బాధిత యువతి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మల్లెపూల సత్యనారాయణ, మల్లెపూల భూలక్ష్మి, మల్లెపూల లింగారెడ్డి, మల్లెపూల రాములు పై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## క్యాట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన మందమర్రి శ్రీ చైతన్య విద్యార్థులు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**

కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) ప్రవేశ పరీక్షలో మందమర్రి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు క్యాట్ లెవెల్ -2 గణితం, ఫిజిక్స్ & కెమిస్ట్రీ విభాగంలోని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి పాఠశాల సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఐఐఎంలు, ఇతర మేనేజ్మెంట్ విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించిన క్యాట్ 2024 నిర్వహించిన పరీక్షలో మాథ్స్ , ఫిజిక్స్ , కెమిస్ట్రీ విభాగంలో 27 మంది విద్యార్థులు అర్హత సాధించి, 5గురు విద్యార్థులు నగదు బహుమతికి అర్హత సాధించి, పాఠశాల ప్రతిష్టను నిలబెట్టారని అన్నారు. విద్యార్థులకు ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ ఎం రమేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ఒలంపియాడ్ ఇంచార్జి వీణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## వివేక్‌కు మంత్రి పదవి రావాలని గట్టు మల్లన్నకు ప్రత్యేక పూజలు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావాలని జైపూర్ మండలం వేలాల గ్రామంలోని గట్టు మల్లన్న ఆలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని వేడుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గతంలో పెద్దపల్లి ఎంపీగా ఉండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రి పదవిని కేటాయించాలని కోరారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను ఓడించి అత్యధిక మెజారిటీతో గెలిచిన వివేక్ కి మంత్రి పదవి రావాలని తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**భైంసా రూరల్,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాటోలి గ్రామంలో రైతు భరోసా,రేషన్ కార్డు,ఆత్మీయ భరోసా దరఖాస్తుల కార్యక్రమాన్ని గ్రామ సభలో గ్రామపంచాయతీ కార్యదర్శి చాట్ల సరస్వతి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కాసిపేట,జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుండి 10 వ తరగతి లో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. దరఖాస్తు చేయుటకు సమీప మీ సేవా లేదా అంతర్జాల కేంద్రంలో సంప్రదించి ఫిబ్రవరి 28వ తేదీలోగా telanganams.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పోటీలకు

## మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**కాసిపేట, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.అభివర్ధిని, జి.శ్రీవాత్సవ రాష్ట్ర స్థాయి ఆంగ్ల ఒలింపియాడ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. మంచిర్యాల లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుల



సంఘం ఆధ్వర్యంలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలో 8వ తరగతి విద్యార్థిని అభివర్ధిని ప్రథమ స్థానంలో, 9వ తరగతి విద్యార్థి శ్రీవాత్సవ ఒలింపియాడ్ లో ద్వితీయ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్ డాక్టర్ జి.సత్యనారాయణను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యనారాయణ,అనిత, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనగర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

**బోథ్, జనవరి 22, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని సాకేర గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యనగర్ గ్రామానికి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయ్యాలని బోథ్ ఎమ్మెల్యే



అనిల్ జాదవ్‌ను వినతి పత్రం అందించారు ఎమ్మెల్యే సూర్యనగర్ గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ధారావత్ గుండేరావ్, జాదవ్ గోపాల్, ధారావత్ రమేష్, జాదవ్ గోపిచంద్ , వీరితోపాటు సోనాల బిఆర్ఎస్ నాయకులు నరేందర్, సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ కిరణ్ కుమార్ ను సన్మానించిన యువకులు

**కడెం,జనవరి 22, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన వైద్యుడు కిరణ్ కుమార్ ఈనెల 19న ముంబైలో జరిగిన జాతీయ మారతాన్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి కేవలం 5 గంటల 30 నిమిషాలలో మారథాన్ రన్ పూర్తి చేసుకుని విజేతగా నిలిచిన విషయం తెలిసిందే అయితే బుధవారం రోజున ఖానాపూర్‌లోని కిరణ్ కుమార్ ఆసుపత్రిలో కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన యువకులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఇందులో మాసాయిపేట యువకులు దుర్గం రాజేష్, ఎట్టం మధుకర్, కుంటాల మహేష్, బుర్ర సాయి కుమార్ గౌడ్, నాగిళ్ళ రాజేష్ పాల్గొన్నారు.

